శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ఆరోగ్య ఉపకేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా టాస్క్‌ఫోర్స్



**ఉదయగిరి, జనవరి18, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాలెం పిహెచ్‌సి పరిధిలో గల గుడినెరవ ఉపకేంద్రంను జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు కె.రమేష్, డిపిఒ కె.షహానా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపకేంద్రంలో పనిచేసే ఏఎన్ఎమ్‌లు, ఎమ్ఎల్‌హెచ్‌పిల రికార్డులను తనిఖీ చేశామని తెలిపారు. సిబ్బందికి రికార్డు నిర్వహణపై తగు సూచనలు ఇచ్చామని వారు తెలిపారు. క్షేత్రస్థాయిలో గర్భవతులు, బాలింతలకు, కౌమార బాలికలకు అందుతున్న ఆరోగ్య సేవల గురించి వివరణ తీసుకున్నామని తెలిపారు. ఉపకేంద్రం అందిస్తున్న ఆరోగ్య సేవలు, వివరాల గురించి ఆరా తీసామని తెలిపారు. ఉపకేంద్రం నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ ఎమ్. శివకల్పన, ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య, పర్యవేక్షకులు వై. చెన్నయ్య, ఆరోగ్య కార్యకర్తలు ఎ. ఈశ్వరమ్మ, జమాయమ్మ, మనురాలీ, ఎమ్ఎల్‌హెచ్‌పిలు జ్యోతి, మెర్సీ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌కార్డును మొదటసారిగా ప్రవేశపెట్టిన ఉద్ధండుడు ఎన్టీఆర్



**నెల్లూరు జనవరి 18. ప్రభాతవార్త-వైద్యం** దేశంలోనే మొదటసారిగా ఈ రాష్ట్రంలో రేషన్‌కార్డును ప్రవేశపెట్టి నందమూరి తారక రామారావు చరిత్రలో నిలిచిన ఉద్ధండుడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, తాళ్ళపాక రమేష్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌లు కొనియాడారు. గురువారం నగరంలోని నర్తకి సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద, రామారావు 28వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత నందమూరి తారక రామారావు అభిమాన సంఘం అధ్యక్షుడు తాళ్ళపాక రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని పూలతో అలకరించి, అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ విగ్రహాన్ని తీర్చిదిద్దారు. ఈ వర్ధంతి ముఖ్యఅతిధులుగా సోమిరెడ్డి, నారాయణ, అజీజ్‌లు పాల్గొని గజమాలలు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి, నారాయణ, రమేష్‌రెడ్డి, అజీజ్‌లు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలు, మహిళలకు ఆస్తిలో సమానహక్కు, రైతులకు రూ.50కే విద్యుత్, మహిళా విశ్వవిద్యాలయాలను ఏర్పాటుచేసి రాష్ట్రంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. పేదలకు డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యే అవకాశం కల్పించింది కూడా రామారావేనని గుర్తుచేశారు. 40ఏళ్ళ క్రితం ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన అనేక ప్రజాసంక్షేమ పథకాలు నేడు కూడా దేశమంతా అమలు అవుతున్నాయని వారు పేర్కొన్నారు. అలాంటి నాయకుడి అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడచి రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకురావాలని కోరారు. అనంతరం వందలాదిమంది నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం



**నెల్లూరు జనవరి 18, ప్రభాతవార్త-వైద్యం** సామాన్య, మధ్యతరగతి ప్రజలకోసం నందమూరి తారకరామారావు చేసిన సేవలు చిరస్మరణీయమని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా రూరల్ నియోజకవర్గపరిధి 2వ డివిజను గుడిపల్లిపాడు సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుషులతోపాటు మహిళలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన వ్యక్తి రామారావన్నారు. ఎన్టీఆర్ సీఎంగా రాష్ట్రం కోసం ఎనలేని సేవలు చేశాడని, అలాంటి పార్టీలో పనిచేయడం తమకు ఎంతో సంతోషాన్నిస్తోందన్నారు. అతిత్వరలో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కులాలకు, మతాలకు అతీతంగా రాష్ట్రభవిష్యత్తు కోసం టీడీపీ జనసేనల కూటమిని గెలిపించి చంద్రబాబుని సీఎం చేయాలని వారు విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, మాజీ కార్పొరేటర్ మేకల రామ్మూర్తినాయుడు, మేకల అనిల్, మేకల హరికృష్ణ, మనోబోలు రామ్మోహన్‌రెడ్డి, ఎం శ్రీధర్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, చెన్నారెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకుమార్‌రెడ్డి, పి ప్రశాంత్‌రెడ్డి, చెంగయ్య, కృష్ణ, నారాయణ, కె సుధాకర్, బి శివరామయ్య, మేకల సురేష్, పి సుబ్బయ్య, కృష్ణయ్య, శంకరయ్య, ఖాదర్‌బాషా, హుస్సేన్, రామకృష్ణ, ఈశ్వర్, సాయి, పోలూరు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22 న ప్రభుత్వం సెలవు ప్రకటించాలి



**కలువాయి జనవరి 18 ప్రభాతవార్త** ఈనెల 22 వ తేదిన అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ,పాఠశాలలకు సెలవు ప్రకటించాలని కలువాయి హిందూ ధర్మ పరిరక్షణ సమితి సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతు గురువారం కోరారు. ప్రపంచ హిందూ సమాజం అంతా ఎదురుచూస్తున్న రోజు జనవరి 22 అని అన్నారు. సంక్రాంతి సెలవులు 21 వ తేది వరకు పొడిగించిన కారణంగా ఉపాధ్యాయులు కనీసం 22 న సెలవు కూడా పెట్టుకునే వీలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువలన 22 సోమవారం సెలవు ప్రకటించాలని వారు కోరుతు మాట్లాడారు. ఈ సమావేశంలో సభ్యులు మల్లికార్జున, విజయ్‌బాస్కర్‌రెడ్డి, విశ్వనాద్‌రెడ్డి, రామచంద్రయ్య, చిన్నయ్య, మహేష్, పవన్ తదితరులున్నారు.

## జగనన్న పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో గురువారం రూరల్ మండలంలోని రుద్రకోట పంచాయతీలోని అర్హులైన లబ్దిదారులకు జగనన్న పట్టాలు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రానున్న ఎన్నికలలో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి తహశీల్దార్ మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి వరలక్ష్మిని సత్కరించిన మాలకొండారెడ్డి



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త** కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మి బదిలీ అయిన సందర్భంగా లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. గురువారం న్యాయమూర్తి ఛాంబర్‌లో మాలకొండారెడ్డి కలిశారు. తక్కువ కాలంలో పనిచేసి న్యాయసేవలు అందించిన ఘనత న్యాయమూర్తి వరలక్ష్మికి దక్కిందని ఆయన అభినందనలు తెలిపారు. కావలి నుండి నరసాపురంకు న్యాయమూర్తి వరలక్ష్మి బదిలీ కావడంతో ఆమెను కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఉత్తమమైలేజీసాధించిన సిబ్బందికి అభినందన



**నెల్లూరు, జనవరి18 ప్రభాతవార్త-విద్య** ఏపిఎస్ ఆర్టీసీ నెల్లూరు 1 డిపో పరిధిలో ఉత్తమ మైలేజీ సాధించిన డాల్ఫిన్ క్రూస్ డ్రైవర్స్‌ను డిపో మేనేజర్ మురీకృష్ణ గురువారం అభినందించారు. ఉత్తమ మైలేజీ సాధించిన పి.జే ఖాన్, ఎం.మల్లిఖార్జునయ్యలతో కలిసి కాఫీ సేవిస్తూ వారిలో నూతన ఉత్తేజాన్ని నింపారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన సిబ్బందికూడా సంస్థ మనుగడ కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలను సాధిస్తాం



**నెల్లూరు జనవరి 19, ప్రభాతవార్త-వైద్యం** దివంగత ప్రముఖ సినీనటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో నడుస్తూ, రామారావు ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్అజీజ్‌లు పేర్కొన్నారు. గురువారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నారాయణ, అజీజ్‌లు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు నిమ్మకూరులో ఒక సాధారణ కుటుంబంలో జన్మించారని, ఆయన విద్యాభ్యాసమంతా కృష్ణా జిల్లాలోనే సాగిందన్నారు. ఆ తరువాత సబ్‌రిజిస్ట్రార్ ఉద్యోగంలో చేరారన్నారు. ఆ తరువాత ఆ ఉద్యోగానికి రాజీనామా చేసినారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొచ్చిన మహోన్నతవ్యక్తన్నారు. నాటకాల మీద మక్కువతో ఆ ఉద్యోగానిరి రిజైన్ చేసి, చిన్న కానిస్టేబుల్ పాత్రలో సినిమాలో నటించి, సుమారు 300కిపైగా చిత్రాల్లో ఎన్నో అద్భుతమైన పాత్రల్లో నటించారని కొనియాడారు. ఒక్క తెలుగు భాషలోనే కాకుండా తమిళం, హిందీ భాషల్లో కూడా నటించిన గొప్పవ్యక్తి అన్నారు. అలాగే రాముడు అన్నా, కృష్ణుడన్నా మొదట అందరికి గుర్తుకు వచ్చేది ఎన్టీ రామారావేనన్నారు. కూడు, గూడు, గుడ్డ అనే పదానికి అర్థం చెప్పిన నేత ఎన్టీఆర్ అన్నారు. ప్రతి ఒక్క మనిషికి కనీస వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, ప్రజాప్రతినిధులకు గుర్తుచేసిన వ్యక్తి రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మాజీఎమ్మెల్సీ బూదాటి రాధయ్య, దొడ్డపనేని రాజానాయుడు, పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి యువత కీలకపాత్ర పోషించాలి



**మర్రిపాడు ,జనవరి18,ప్రభాతవార్త :** మండలంలోని బ్రాహ్మణపల్లి , బూదవాడ గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా గురువారం క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఉదయగిరి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డితో కలిసి ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి బహుమతులను అందజేశారు. బ్రాహ్మణపల్లిలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతలను అందజేశారు. అనంతరం బూదవాడ దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి స్మారకార్థం నిర్వహిస్తున్న ఎ ంజిఆర్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులను అందజేశారు. టోర్నమెంట్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన మేకపాటి గౌతంరెడ్డి చిత్రపటానికి వైసిపి నాయకులు , ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు, క్రీడాకారులు నివాళులర్పించారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని యువత ఒక కమిటీగా ఏర్పడి ప్రతి నెల ఒక క్రికెట్ మాచ్ నిర్వహించేలా ఏర్పాటు చేసుకోవాలని , అలా గ్రామీణ ప్రాంతాల్లోని యువతను క్రీడల పట్ల ఆసక్తి కలిగేలా చేయాలని, ఆడుదాం ఆంధ్ర లాంటి క్రీడా పోటీల నిర్వహణ సమయంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చదువులతోపాటు క్రీడలు ఎంతో అవసరమని రానున్న రోజుల్లో క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతి క్రీడాకారుడు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గతంలోగ్రామీణ ప్రాంతాల్లో ఎంతో నైపుణ్యం కలిగిన క్రీడాకారు లున్నప్పటికీ వారికి సరైన అవకాశాలు లేకపోవడంబతో అక్కడే ఆగిపోయారని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీల్లో పాల్గొనే వారికి రాష్ట్రస్థాయి వరకు వెళ్ళే అవకాశం ఉందని ఆ దిశగా ప్రతి ఒక్కరూ కష్ట పడాలని క్రీడాకారులను ప్రోత్సాహించారు. అనంతరం క్రీడాకారులకు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## పేద,బడుగు వర్గాల ఆశాజ్యోతి ఎన్‌టిఆర్



**ముత్తుకూరు, జనవరి18, ప్రభాతవార్త** పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్‌టి రామా రావు అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కృష్ణపట్నం పంచాయతీలో రాగాలశివకృష్ణ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రావడం జరిగింది .రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ప్రజలు నందమూరి తారక రామారావును గుండెల్లో పెట్టుకుని చూసుకునేవారని ఆయన అన్నారు. ఆయన పరిపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండే వారని ఆయన తెలిపారు. ఇంత పెద్దఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వహణను అభినందించారు. రాష్ట్రానికి మంచిరోజులు వస్తున్నాయని ఆయన తెలిపారు. వాడవాడలా ఆయన స్మరించుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, నర్సారెడ్డి, స్థానిక నాయకులు కోదండరామయ్య, అక్కయ్యగారి మొలకయ్య, వావిళ్ళవెంకటరమణయ్య, నాగరాజు, ఇంజేపల్లి ఆదిశేషయ్య, మక్కి మహేష్, పోలిశెట్టిశ్రీనివాసులు, పురినిమహేష్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు



**ఉలవపాడు, జనవరి18, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ,తెలుగుదేశం పార్టీ జాతి ఆరాధ్య దేవుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు సర్వీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలను గురువారం ఉలవపాడు మండలంలో వాడవాడలా అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఉలవపాడు మండల టిడిపి అధ్యక్షుడు రాచగల్లు సుబ్బారావు ఆద్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఉలవపాడు గ్రామంతోపాటు కరేడు, చాగల్లు గ్రామాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు స్వచ్ఛమైన రాజకీయాలకు స్ఫూర్తిప్రదాతగా నిలిచారని, తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన నేత, అన్నీ రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహానేత ఎన్టీఆర్ అని ఎప్పటికీ ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. వెండితెరపై రాముడైనా, కృష్ణుడైన మరేపాత్రైనా ఆ పాత్రకు నిండుదనం వచ్చేదని సినిమాల్లోనే కాదు రాజకీయాల్లో తనదైన ముద్రవేసి పార్టీ స్థాపించి 9నెలల్లోనే అధికారంలోకి వచ్చారని నటుడుగా, దర్శకుడిగా, నిర్మాతగా, రాజకీయ నాయకుడిగా ఎవరికి సాధ్యం కానీ రికార్డులు సృష్టించారన్నారు. కొన్నివేల మంది రాజకీయ బిక్ష ప్రసాదించారన్నారు. ఈ కార్యక్రమంలో తొట్టెంపూడి మాల్యాద్రి, రావినూతల రమేష్, దార్లయలమందమ్మ, సన్నిబోయిన ప్రభావతి, రాచగల్ల శివ, కన్న ప్రసాద్, మురళీ, బంగారురెడ్డి, బాలమురళీ, సుబ్బరామిరెడ్డి, హరిబాబు, శ్రీధర్, శ్రీనివాసరావు, జయరాం, వాసు, రామయ్య, గురవయ్య, నరేష్, సత్యం ,బెల్లం కృష్ణమోహన్, రాములు, గోవిందమ్మ, బుజ్జి, సుబ్బారావు, మద్దసాని మహేంద్ర, ఎన్టీఆర్ అభిమానులు, టిడిపి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా పాటుపడాలి



**నెల్లూరు, జనవరి18 ప్రభాతవార్త-విద్య** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థుల గెలుపేలక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయ్యాలని జనసేన పార్టీ జిల్లాఅధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి పేర్కొన్నారు. గరువారం జనంకోసం జనసేన కార్యక్రమంలో భాగంగా నగరంలోని స్థానిక 6,7 డివిజన్ల పరిదిలోని లక్కీకేఫ్‌వద్ద చాయ్‌తాగుతూ స్థానికులతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. అసమర్ధ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం దారుణమని, అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇష్టానుసారంగా వ్యవహరించే అధికారులను తగిన గుణపాఠం చెప్తామన్నారు. తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినవెంటనే ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, ఆలియా, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల పట్ల ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త** అంగన్వాడీలు, హెల్పర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని నేతలు, అంగన్వాడీలు విమర్శించారు. సిఐటియు ఆధ్వర్యంలో గురువారం అంగన్వాడీలు, హెల్పర్లు కావలి జాతీయ రహదారిపై భారీ స్థాయిలో నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన నోటీసులకు సంబంధించి ఐసిడిఎస్ కార్యాలయానికి వెళ్లి సమాధానం నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వై. కృష్ణమోహన్, జి. మధుసూదన్‌రావు, రైతు సంఘం నేత రావి మాల్యాద్రి, యుటిఎఫ్ మహిళా నేత బి. శ్రీదేవి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు రఘురావమ్మ, విజయలత, సుభాషిణి, వజ్రమ్మ, కళావతి, టి. అరుణ, వై. భారతి, పెంచలమ్మ, ఆశ, పావని, తదితరులు మాట్లాడారు. తాము నిరవధిక సమ్మె చేపట్టి 38 రోజులు కావస్తున్నా ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తుందన్నారు. అంతేకాకుండా డిమాండ్లు పరిష్కరించకుండా ప్రభుత్వం బెదిరింపులకు దిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి డిమాండ్లను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి సాధించుకుంటామని హెచ్చరికలు చేశారు.

## 20న అంగన్‌వాడీ హెల్పర్ ఇంటర్వ్యూలు

**జలదంకి,జనవరి18,ప్రభాతవార్త:** వింజమూరు ఐ.సి.డి.ఎస్ పరిధిలోని జలదంకి,కలిగిరి మండలాల పలుగ్రామాల అంగన్‌వాడీ కేంద్రాలలోనిఆయా పోస్టులకు ఈనెల 20న కావలి ఆర్.డి.ఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని సి.డి.పి.ఒ పద్మజాకుమారి ఒక ప్రకటనలోతెలియజేశారు.జలదంకి మండలం తిమ్మసముద్రం ఎస్.సి కేంద్ర హెల్పర్,కలిగిరి మండల వీర్నకొల్లు,రాజుపాళెం మైన్ అంగన్‌వాడీ కేంద్రాల ఆయాల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆరోజు ఉదయం ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆమె కోరారు.

## టిడిపి లో చేరిన పేరం వర్గీయులు



**వరికుంటపాడు,జనవరి18,ప్రభాతవార్త :** మండలంలోని గణేశ్వరాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పేరం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్యకర్తలు గురువారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.మండలకేంద్రమైన వరికుంటపాడులో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకటరామారావు వారిని సాదరంగా ఆహ్వానిస్తూ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.అనంతరం పేరం సుధాకర్ రెడ్డి తన అనుచరులు బొల్లినేని రామారావు ను గజమాలతో ఘనంగా సన్మానించారు.అలాగే మండలంలోని కృష్ణంరాజుపల్లి,కాంచెరువు తూర్పు బోయమడుగుల, వరికుంటపాడు, కనియంపాడు గ్రామాలకు చెందిన యువకుల పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ కన్వీనర్ చండ్రా మధుసూదన్ రావు ,నేతలు పోలంరెడ్డి శ్రీకాంత్ యాదవ్,ముక్తె లక్ష్మీనారాయణ,చండ్రా ఉమామహేశ్వరరావు,చండ్రా వెంకయ్య,లాభాన్,ఆరోన్,కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డిని పరామర్శించిన డాక్టర్ చీదరాల చెన్నయ్య



**బుచ్చి జనవరి 18 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీకి చెందిన డాక్టర్ చీదరా లచెన్నయ్యపినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్‌రాజు లు ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని కలిసి పరామర్శించారు. ఆయనకు ఇటువంటి సంఘటన జరగడం చాలా బాధకరమని అన్నారు. ఆయన ప్రస్తుతం కోలుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఆయన పూర్తి స్థాయిలో ఆరోగ్యవంతుడై ప్రజలకు ఆయన మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు.

## అల్లూరులో ఎన్టీఆర్ వర్ధంతి



**అల్లూరు, జనవరి 18 ప్రభాతవార్త :** నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం అల్లూరు మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాత టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తారక రామారావు చిత్రపటానికి టిడిపి శ్రేణులు బీద గిరిధర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీద గిరిధర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు హయాంలో పేదలకు, బలహీన వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు. తెలుగువారు గర్వంగా తలెత్తుకునే విధంగా తెలుగుజాతి దేశ విదేశాలలో రాజకీయంగా గొప్పదనం సత్తా చాటిన ఏకైక నాయకుడు తారక రామారావు అని తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాసులురెడ్డి, పలగాటి శ్రీనివాసులురెడ్డి, రామిశెట్టి కృష్ణ చైతన్య, ఎస్.కె.నజీర్, ఆట తిరుమల, తిరుపతి అనూరాధ, గోళ్ల వెంకటేశ్వర్లు, చెంబటి రాజశేఖర్‌బాబు, అలగర రమణయ్య, కావలి వెంకయ్య, కావలి జగన్మోహన్‌రావు, రుద్రయ్య,అంబటి రాజేంద్ర, రామకృష్ణ, అల్లూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మనుబోలులో ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి



**మనుబోలు, జనవరి 18, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మనుబోలులో వీరభద్రదేవాలయం వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కి.శే నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి గురువారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ తిరుపతి పార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి టెంకాయకొట్టి నివాళులర్పించారు. అదే సమయంలో మాజీ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి టెంకాయ కొట్టడం గమనార్హం. అనంతరం పార్టీ నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి నందమూరి తారక రామారావు తొమ్మిది నెలల్లో టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. సుమారు 400 సినిమాల్లో నటించి తెలుగుఖ్యాతిని నలుమూలల పేరుతీసుకొచ్చారని కొనియాడారు. మండల వ్యవస్థ, కిలో బియ్యం రూ.2లు, పేదలకు పక్కాగృహాలు, అనేక పథకాలు ఎన్టీఆర్ రాష్ట్రానికి తీసుకొచ్చారని, అలాంటి నేతను మనం గుర్తు చేసుకోవాలని, మరచిపోకూడదని చెప్పారు. అనంతరం బీసీ నాయకుడు రావుల అంకయ్య మాట్లాడుతూ నందమూరి తారక రామారావు బీసీలకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. తెలుగుదేశంలోనే బీసీలకు విలువ ఉండేదని, 34 శాతం రిజర్వేషన్ కల్పించిన అన్నకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చంద్రబాబునాయుడు శ్రమదానం వంటి కార్యక్రమాలు చేపట్టి పార్టీని అభివృద్ధి పథంలో రాష్ట్రంలో అధికారాన్ని కొనసాగించి పార్టీని నిలబెట్టారని కొనియాడారు. అలాగే పార్టీకి చెందిన దండు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్టీ రామారావు మహోన్నత వ్యక్తి అని కితాబునిచ్చారు. అలాంటి నాయకుడు పుట్టడు పుట్టబోడని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దేగపూడి, బండేపల్లి బ్రాంచ్ కాలువకు శ్రీకారం చుడితే దానిని ఆపివేశారని తెలిపారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి తాను గెలిస్తే ఆరు నెలల్లో పూర్తి చేస్తానని చెప్పినా.. ఇంత వరకు దేగపూడి కాలువ పనులు మొదలుపెట్టలేదని విమర్శించారు. తెలుగుగంగ జలాశయం ఎన్టీ రామారావు ద్వారానే ప్రమాణం జరిగిందని, ఆయన వలన కండ్లేరుకు సాగు,తాగునీరు వస్తున్నాయని, ఆయన చేసిన మేలులు రైతులు మరిచిపోవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కలికి రమేష్‌రెడ్డి, శివుడు రాజాగౌడ్, కలికి సుధీర్‌రెడ్డి, రేవూరు రేవంత్, చేవూరు రమేష్, చింతల వెంకటేశ్వర్లు, పచ్చిపాల లక్ష్మణరెడ్డి, బోరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కడివేటి పురందేశ్వరిరెడ్డి, అడపాల పునోద్ తదితరులు పాల్గొన్నారు. పిడూరులో: ఎన్టీఆర్ అభిమాని ఆధ్వర్యంలో వర్ధంతి పిడూరు మిట్ట దళిత వాడ వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. కాగితాలపూరు, లక్ష్మీనరసింహాపురం, పిడూరు, సిగ్మెంట్‌లో ఇక్కడ వర్ధంతి అనాదిగా నిర్వహిస్తున్నారు. టీడీపీ నాయకులు వి.వెంకటరమణారెడ్డి, వెంకట కృష్ణమనాయుడు, మానుగుంట సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి సహకారంతో ఇక్కడ ఎన్టీఆర్ వర్ధంతిని జరుపుతున్నట్లు ఎన్టీఆర్ అభిమాని మోచర్ల రమణయ్య తెలిపారు. ఈ వర్ధంతిని పురస్కరించుకుని ముందుగా కృష్ణుడు అవతారంలోని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువారం సాయంత్రం వారు వంద మందికి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నలమేకల చిట్టిబాబు, గిరి, రాజా తదితరులు పాల్గొన్నారు.

## నూతన హెల్త్‌కార్డులు పంపిణీ చేసిన ఆనం



**సంగం జనవరి 18 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో నూతన హెల్త్‌కార్డులను గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ప్రజలకు పంపిణీ చేశారు.అలాగే 15 మందికి వైఎస్‌ఆర్ కంటి వెలుగుకు సంబందించి కళ్ళజోడ్లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రస్తుతం హెల్త్‌కార్డు అమౌంట్ పెంచడం జరిగిందని ప్రజలందరు దీనిని ఉపయోగించుకోవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో వాలింటర్లు శరవణ్,ప్రదీప్,హేమలత,పవిత్ర,భవ్య, కళ్యాణ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంతా తానై తండ్రికి అంత్యక్రియలు నిర్వహించిన కుమార్తె



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న రాజేంద్ర గురువారం మృతిచెందాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు కావడంతో పెదనద కుమార్తె పావని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. ఈ మేరకు తన తండ్రికి తానే అంత్యక్రియలు నిర్వహించాలని చర్యలు చేపట్టింది. హిందూ సాంప్రదాయ ప్రకారం హిందూ స్మశాన వాటికలో రాజేంద్ర పార్థివదేహానికి కుమార్తె పావని సాంప్రదాయబద్ధంగా కర్మకాండలు నిర్వహించి బంధువులచే శభాష్ అనిపించుకోవడమే కాకుండా కన్నతండ్రి రుణాన్ని కొరివి పెట్టి ఈ విధంగా తీర్చుకోవడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

## ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**ఉదయగిరి,జనవరి18,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని బస్టాండ్ సెంటర్ నందు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ,పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు చింతనబోయిన శివకృష్ణ యాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన నాటినుండి నేటివరకు తెలుగు జాతి అభ్యున్నతికోరకు పాటుపడుతూ ఎన్‌టిఆర్ ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అన్నగారు చూపిన బాటలో యువకులమైన మేము నడవడానికి గర్విస్తున్నామని తెలిపారు.ఆయన ఏ ఆశయ సాధనకైతే పార్టీ పెట్టారో అందుకు తగ్గట్టు ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ బడుగు,బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలబడటానికి సాయశక్తులా కృషిచేస్తామని తెలిపారు.శివకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాబాషా,ఖాన్‌షా,నవాజ్,సురేష్,పులి సందాని,ప్రసాద్,టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు సుహేల్, కొండలరావు, పిచ్చయ్య,నాగేంద్ర,రామ్మోహన్,కేశవ నారాయణ, అమిత్, అఖిల్, జోహెల్, హుస్సేన్‌భాషా, అఫ్రీద్, రామకృష్ణ,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుజాతి కీర్తిని నలుమూలలా చాటిన మహానుభావుడు ఎన్టీఆర్



**నెల్లూరు జనవరి 18, ప్రభాతవార్త-వైద్యం :** తెలుగుజాతి ఆత్మగౌరవం, తెలుగువాడి కీర్తిని దశదిశలా చాటిన యుగపురుషుడు నందమూరి తారకరామారావని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు వక్కాణించాడు. గురువారం నగరంలోని 47వ డివిజనులోని గుప్తాపార్కు సెంటర్లో ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకుని ఆడివిజన్ ఇన్‌చార్జ్ డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మవరం సుబ్బారావు పాల్గొని రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అన్నారు. ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వానికి ప్రజలను చేరుచేశాడన్నారు. మహిళలకు అత్యుత్తమ స్థానం కల్పించిన పార్టీ ఏదైనా అది ఒక్క టీడీపీయేనన్నాడు. ఆయన బాటలో నేడు చంద్రబాబు నడుస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వెనుకబడిన కులాలందరి సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాతరావు, అబ్దుల్‌రెహమాన్, కె రాజ, కేసీ భాస్కర్, ఏ చెంగయ్య, పద్మాబాయి, సునీత, గాయత్రి, మణికుమార్, మన్నర్‌స్వామి, సిద్ధకళాచారి, కె సుదా, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగం చేస్తున్న పొన్నవోలు



**నెల్లూరు జనవరి 19, ప్రభాతవార్త-వైద్యం :** అడిషనల్ ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి అధికార దుర్వినియోగం చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ ధ్వజమెత్తాడు. గురువారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో అబ్దుల్‌అజీజ్ విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడిషనల్ ఏజీగా ఉన్న సుధాకర్‌రెడ్డి ప్రజాధనాన్ని జీతంగా పొందుతూ ప్రతిపక్షనేతగా దొరికిన దొంగ అనడం అధికార దుర్వినియోగానికి పరాకాష్టని మండిపడ్డాడు. ప్రజా ఖజనాను లూటీ చేస్తున్న జగన్ మాత్రమే కాదని, చంద్రబాబే చెత్తపన్నుతో సహాఅనేక పన్నులు, కరెంటు, బస్సు చార్జీలతో సహాఅనేక ధరలను విపరీతంగా పెంచాశాడని, ఆ ధనం ఎక్కడికిపోయిందని నిలదీశాడు. రాష్ట్రంలో అభివృద్ధిలేదని నవరత్నాలు నవమోసాలయ్యాయన్నాడు. ప్రభుత్వ ఖజానాను జగన్ ముఠాలు కొల్లగొట్టడంవల్లే రాష్ట్రంలోని రోడ్లు గుంతలమయ్యాయన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు కేసులో మొదట రూ.3వేలకోట్ల అన్నారని, తరువాత మాటమార్చి రూ.370కోట్లు అన్నారని, తిరిగి మాటమార్చి రూ.27కోట్లు అన్నారని, దేనికి కూడా రుజువు చూపలేదని, సాక్షాత్తు హైకోర్టే చెప్పడం జరిగిందన్నారు. తక్కువఖర్చుతో రూ.2.15లక్షలమందికి స్కిల్ ద్వారా ఉద్యోగాలు కల్పించినందుకు చంద్రబాబుపై కేసు పెట్టారాని అజీజ్ సూటిగా ప్రశ్నించాడు. స్కిల్‌కి క్యాబినెట్ అప్రూవల్, టెండర్లు ఉన్నాయని చట్టప్రకారం జరిగిందని, అవినీతి ఎలా అవుతుందని, జగన్ తన లూటీ నుండి ప్రజల దృష్టిని మళ్ళించడానికి అక్రమ కేసుపెట్టారని ఆయన ఆరోపించాడు. సుప్రీంకోర్టు సీనియర్ జడ్జి 17ఏ వర్తిస్తుందని తీర్పు చెప్పారని, ఎఫ్ఐఆర్ క్వాష్‌కు పాక్షిక విజయం వచ్చిందన్నారు. అధికారుల్ని ప్రతిపక్షాన్ని బెదిరించేంది, అక్రమకేసులు పేట్టేది జగన్ ప్రభుత్వమేనని విమర్శించాడు. సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిలను కూడా బ్లాక్‌మెయిల్ చేస్తోన్న పంచ్ ప్రభాకర్‌ని కాపాడేది కూడా జగన్ అనే పేర్కొన్నారు. 74ఏళ్ళ ఉన్న చంద్రబాబుకు జైల్లో సౌకర్యాలు కల్పించింది కోర్టు ఆదేశాలేగాని, జగన్ కాదని సుధాకర్‌రెడ్డికి అజీజ్ హితవు పలికాడు.

## పేద పిల్లల మధ్య సాయితనన్య పుట్టిన రోజు వేడుకలు



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త :** కావలి పట్టణ క్రిస్టియన్‌పేటకు చెందిన రవికాంత్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాల వైద్య నిపుణులు డాక్టర్ చీదెళ్ల రవికాంత్, డాక్టర్ హరిత దంపతుల కుమార్తె వెంకట సాయితనన్య 3వ పుట్టిన రోజు వేడుకలు సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో గురువారం పేద పిల్లల మధ్య ఘనంగా జరిగాయి. సంస్థ సంరక్షణలో వున్న పిల్లలందరికి నోట్‌బుక్స్, స్టేషనరి పంపిణీ చేసి అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సుధాకర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పసుపులేటి సుధాకర్ సతీమణి సుగుణమ్మ పాల్గొన్నారు. డాక్టర్ రవికాంత్, డాక్టర్ హరిత దంపతులు పుట్టిన రోజు వేడుకలకు ఆర్భాటాలకు పోకుండా పేద పిల్లల మధ్య జరుపుకోవడం ఎంతైనా అభినందనీయమన్నారు. తమ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున ఈ సేవా సంస్థకు ప్రతి నెల 10 వేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు పిల్లలకు ట్యూషన్ చెప్పే టీచర్లకు అయ్యే ఖర్చును తాను భరిస్తానని సుగుణమ్మ హామీ ఇచ్చారు. సేవా సంస్థ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, యం.వి.యన్.ప్రసాదరావు, నేలటూరి శివప్రసాద్‌రెడ్డి, సంస్థ అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షుడు షేక్ ఖాదర్‌బాషా, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎంపి నిధులతో మత్స్యకార గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తా



**బిట్రగుంట, జనవరి 18 ప్రభాతవార్త :** ఎంపి నిధులతో మత్స్యకార తీర ప్రాంత గ్రామాలలో మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు యాదవ్ చెప్పారు. బోగోలు మండలం తాటిచెట్లపాళెం గ్రామంలో గురువారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలిసి ఎంపి నిధులు 20 లక్షల రూపాయలతో స్మశాన వాటిక నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకార తీర ప్రాంతాలతో తన బంధం విడదీయరానిదన్నారు. తాను సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి మత్స్య సంపదను వ్యాపార ధ్యేయంగా పెట్టుకుని అంచెలంచెలుగా ఎదిగిన విషయాన్ని వారికి గుర్తు చేశారు. తాను ఎక్కడ వున్నా తీర ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఇటీవల తన నిధుల నుండి సిఆర్‌పాళెంకు 20 లక్షలు, తాటిచెట్లపాళెంకు 20 లక్షలు కేటాయింపులు చేశానన్నారు. బియంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌కు 10 లక్షల రూపాయలతో శంఖుస్థాపన కూడా చేశారు. అనంతరం గ్రామ కాపులు, అధికారులు మత్స్యకారులతో జరిగిన సమావేశంలో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం మత్స్యకారుల కోరికపై గ్రామంలో బస్‌షెల్టర్, వాటర్ ట్యాంక్ పునర్నిర్మాణం, సిమెంట్ రోడ్లు,రచ్చబండ ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ సమస్యలపై స్పందించిన ఆయన తక్షణమే తన నిధుల నుండి ఏ మేరకు అవసరమవుతాయో విడుదల చేస్తానని మూడు రోజుల లోగా పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. తాటిచెట్లపాళెం గ్రామంలో గతంలో 7వ తరగతి వరకు వుండేదని దానిని 5వ తరగతి వరకు కుదించినందున విద్యార్థులు చదువు మానివేశారని గ్రామస్తులు ఆయన దృష్టికి తేగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యరి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. తాను, ఎమ్మెల్యే ఒకే బాటలో కలిసి పనిచేస్తామని అపోహలు వద్దని మత్స్యకారులకు నచ్చచెప్పారు. గ్రామస్తులు తెలియజేసిన పలు సమస్యలపై ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ గిరిబాబు, తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్, అల్లూరు రూరల్ మండల కన్వీనర్ బీద రమేష్, పలు శాఖల అధికారులు, మత్స్యకార పెద్దలు పాల్గొన్నారు.

## బోగోలులో ఎన్టీఆర్ వర్ధంతి



**బిట్రగుంట, జనవరి 18 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులోని టిడిపి కార్యాలయంలో గురువారం టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆశయ సాధన కోసం తిరిగి టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కోడూరు వెంకటేశ్వర్లరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, జిల్లా సీనియర్ నాయకుడు కాంద్ర రఘురామనాయుడు, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఎర్రం వెంకటేశ్వరరెడ్డి, పార్టీ నేతలు ఎల్.మాధవరావు, పైడి హర్ష, పుట్టా సుబ్బారావు, గద్దె కొండయ్య, బంకా జయరాజ్, బంకా ఫిలిప్, ఆవుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 29వ వర్ధంతిని రానున్న టిడిపి పాలనలో జరుపుకుందాం



**కావలి రూరల్, జనవరి 18 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధిస్తుందని స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని టిడిపి ప్రభుత్వంలో ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట సెంటర్‌లో స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాలేపాటి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా రానున్న ఎన్నికలలో టిడిపి అఖండ విజయం సాధిస్తుందని తెలిపారు. కావలి నియోజకవర్గంలో టిడిపి జెండాని ఎగురవేస్తామన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా కావలిలో టిడిపిని గెలిపించుకుంటేనే మనుగడ వుంటుందని కార్యకర్తలను కోరారు. ఇప్పటికే రాష్ట్రం ఈ వైసిపి పాలనలో సర్వనాశనమైందన్నారు. ఈ రాష్ట్రం బాటుపడాలంటే టిడిపి అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. ఎన్టీఆర్ మహిళలకు, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల కలయికతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లాలోనే కావలి మండలంలో టిడిపికి అత్యధిక మెజార్టీని తీసుకొచ్చేందుకు సైనికులుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, కావలి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు గౌడ్, నెల్లూరు పార్లమెంటు తెలుగుయువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు, మండల తెలుగుయువత నాయకులు యం.యస్.గౌడ్, టిడిపి నాయకులు కోసూరు వెంకటేశ్వర్లు, వాయిల శీనుబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళకు 20 వేలు ఆర్థిక సహాయం చేసిన పసుపులేటి



**కావలి రూరల్, జనవరి 18 ప్రభాతవార్త :** పిఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ కావలి పట్టణంలో పలువురి నివాసాలకు వెళ్లి మహిళలతో మమేకమై మాట్లాడారు. అందులో భాగంగా స్థానిక 32వ వార్డులో నివాసం వుంటున్న బెల్లంకొండ రాజేశ్వరి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆర్థిక సహాయం చేయమని కోరగా అప్పటికప్పుడు సుగుణమ్మ 20 వేల రూపాయలు అందజేశారు. దీంతో బెల్లంకొండ రాజేశ్వరి పసుపులేటి సుధాకర్, సుగుణమ్మ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. కావలి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా వుంటామని ఈ సందర్భంగా పసుపులేటి సుగుణమ్మ తెలిపారు.

## పంటపొలాలలోకి దూసుకెళ్లిన కారు 4 గురుకి గాయాలు



**సంగం జనవరి 17 ప్రభాతవార్త**సంగం బీ రాపేరు బ్రిడ్జి సమీపంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న పంట పొల్లాలోకి ప్రమాదవశా త్తు కారు దూసుకెళ్లగా కారులో ఉన్న నలు గురు వ్యక్తులకు గాయాలు అ య్యాయి. వెం టనే వారిని 108 అంబులెన్స్‌లో వైద్య శాలకు తరలించారు. అదే సమయంలో నెల్లూరు వైపు వెళుతున్న ఆత్మకూరు శాస నసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సంఘటనా స్థలంలో ఆగి ప్రమాదం తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు.

## తెలుగుదేశం తోనే రాష్ట్రం అభివృద్ధి : బొల్లినేని రామారావు



**వరికుంటపాడు,జనవరి18,ప్రభాతవార్త** : ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి ఒక్క తెలుగుదేశం ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందనీ ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు,తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జీ బొల్లినేని వెంకటరామారావు అన్నారు.గురువారం మండల కేంద్రంలో మండల పార్టీ కన్వీనర్ చంద్రా మధు సూధన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 28 వ వర్ధంతి వేడుకలకు ముఖ్య అథిధిగా మాజీ శాసన సభ్యులు బొల్లినేని రామారావు పాల్గొన్నారు.ముందుగా జడదేవి గ్రామం నుండి టిడిపి శ్రేణులు బైక్ ర్యాలీ తో బొల్లినేని కి ఘన స్వాగతం పలికారు.అలాగే వేదిక పై ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి కి ప్రపంచ గుర్తింపు తెచ్చిన మహానీయుడు ఎన్టీఆర్ అని,సంక్షేమ పథకాలను ఆంధ్రవనికి మొదట అందించిన నేత ఎన్టీఆర్ అని కొనియాడా రు.రాజకీయాల్లో ప్రతి సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్ కు అభిమానులు నేటికి నివాళులు అర్పిస్తున్నరనీ అలాంటి మహానీయుడు కుటుంబంలో పుట్టిన ఏ ఒక్కరు అవినీతి పాల్పడలేదని కానీ నేడు ఓ వ్యక్తి ముఖ్యమంత్రిగా లక్షల కోట్ల రూపాయలను దోచుకుంటూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారంటూ జగన్‌మోహన్‌రెడ్డి ని విమర్శించారు.రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందనీ,రాజధాని లేదు,ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని జగన్ పై విరుచు కుపడ్డారు.ఉదయగిరి నిమోజకవర్గంలో మూడు జాతీయ రహదారిలను తీసుకువచ్చాననీ,సోమశిల హైలెవల్ కెనాల్ ను తీసుకువచ్చానీ.అలాగే పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ ను పూర్తి చేసేందుకు తీవ్ర ప్రయాత్నాలు చేశానని,ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని అన్నారు.గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కార్యకర్తలను నిర్లక్ష్యం చేశానని,కాని నేడు ప్రతి కార్యకర్తను,నాయకులను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తానని,మీ అందరివాడీ ఉంటానన్నారు. రానున్న ఎన్నికల్లో విజ్ఞతతో ఓటు వేసి తనను గెలిపించాలనీ కోరారు.అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందనీ,చంద్రబా బు నాయుడు ముఖ్యమంత్రి కాగానే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తానని తెలిపారన్నారు.అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన నేతలు బొల్లినేని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో మాజీ జెడ్పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ ,మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి,జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొట్టే వెంకటేశ్వర్లు ,టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్,తెలుగుయువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మీనారాయణ, జనసేన మండల అధ్యక్షులు రసూల్ పఠాన్,నాయకులు చంద్రా ఉమా మహేశ్వరరావు,చంద్రా వెంకయ్య,నాదెండ్ల రాజేంద్ర,పోకా మహేష్,మానం కొండలరావు,తెల్లగొర్ల వెంక టయ్య, పాలకొల్లు భాస్కర్‌రెడ్డి,నందిపాటి ఆరోన్,తాతపూడి లాభాన్,పేరం సుధాకర్‌రెడ్డి,నూనె వేణి, కలివెల జ్యోతి,మైనంపాటి కొండయ్య,వెంగమనాయుడు, కొమ్మలపాటి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ విప్లవానికి ఆద్యుడు స్వర్గీయ ఎన్టీరామారావే



**వలేటివారిపాలెం జనవరి 18, ప్రభాతవార్త** సంక్షేమవిప్లవానికి ఆ ద్యుడు స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావే నని మండల తెదే పా అధ్యక్షుడు మాదాల లక్ష్మీనం సింహం అన్నారు .గురువారం వలేటివారిపాలెంలో దివంగత ము ఖ్యమంత్రి ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించా రు.స్థానిక పార్టీ కార్యాలయంలో ఎన్టీయార్ చిత్రపటానికి పలువురు నేతలు పూలమాలవేసినివాళులు అర్పించారు. కందుకూరు ఇన్‌చార్జీ ఇంటూరి నాగేశ్వరరావు పిలుపుమేరకు మాదాల ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మాదాల మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ముందుకు వచ్చిన మహోన్నత నేతే ఎన్టీయార్‌అని ఆయన కొనియాడారు. సంక్షేమవిప్లవానికి నాందిపలికిన నాయకుడే ఆయనే నన్నారు. పేదవాడికి పట్టెడుఅన్నం పెట్టెందుకు కిలో బి య్యంను రెండు రూపాయలకే అందించిన యుగపురుషుడే రామారావు అన్నారు.ఎన్టీయార్ కారణజన్ముడని, పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చిన మొదటి దార్మికుడని కొనియాడారు. ఆయన పాలన ఆదర్శమని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పరిటాల బాస్కర్, సొసైటీ మాజీ అధ్యక్షుడు వలేటి నరసింహం,గుత్తా మహేశ్వరరావు,కొంకా రమేష్,యల్లమందల మహేష్, షేక్ ఖాజావలి, మండల నాయకులు గురిజాల బెంజమన్, కాకుమాని ఆంజనేయులు, కాకుమాని హర్ష, గుత్తా కొండయ్య, యువనేత గుత్తా నాగ్‌మోహన్, కామినేని అశోక్, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు గ్రూపుల్లో మరింత అవగాహన పెంచాలి



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని మొత్తం పొదుపు గ్రూపుల్లో ఉన్న సభ్యుల్లో పొదుపు పథకాలపై మరింత అవగాహన కల్పించేలా వీవోఏలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని వెలుగు ఏపీఎం వెంకటస్వామి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మండ లంలోని అన్ని గ్రామాలకు సంబంధించి వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకోవడమే కాకుండా జీవనోపాధులను మరింత పెంపొందించేలా ఈ రుణాలు వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పొదుపు గ్రూపు సభ్యుల రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా పొదుపు సమావేశాలు ఏర్పాటు చేసుకుని పొదుపు ఆర్థిక లావాదేవిలపై గ్రూపు సభ్యులతో చర్చించుకోవాల్సి న అవసరం కల్పించాలన్నారు. వివిధ పథకాల ద్వారా అర్హత కలిగిన పొదుపు గ్రూపులకు రుణాలు అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో సీసీలు రాము, సౌరీ, వసంత, తదితరులు ఉన్నారు.

## మండలస్థాయి షటిల్ విజేత.. కోవూరు-2 సచివాలయం



కోవూరు జనవరి 18 ప్రభా తవార్త : కోవూరులోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగ ణంలో నిర్వహించిన మండల స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పో టీల్లో కోవూరు-2 సచివాలయం జట్టు విజయకేతనం ఎగురవేసి బుచ్చిరెడ్డిపాలెంలో జరగనున్న కోవూరు నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలకు ఎంపికయ్యారు. గ్రామ సచివాలయం-2కి చెందిన పొంగూరు పవన్‌సాయి, అమాన్‌లను కోవూరు ఎంపీడీవో శ్రీహరి, ఈవోపీ ఆర్డీ నాగూర్‌వలిలు ప్రత్యేకంగా అభినందించారు. నియోజకవర్గస్థాయిలో కూడా విజయం సాధించి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో.ఫిజికల్ డైరెక్టరు, నాగరాజు, పీఈటీ సాయితేజ, తదితరులు ఉన్నారు.

## తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన నేత ఎన్టీఆర్



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవ లం 9 నెలల్లోనే అధికారాన్ని చేపట్టి తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపం చానికి చాటి చెప్పిన మహనీయుడు దివంగత నేత ఎన్టీఆర్ అని జిల్లా టీ డీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వ ర్లురెడ్డి అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలో గురువారం ది వంగత నేత ఎన్టీఆర్ వర్ధంతి సంద ర్భంగా శివకుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడమే కాకుండా శ్రీధర్‌నాయుడుతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడికి కనీస అవసరాలైన, కూడు, గూడు, గుడ్డ, సమకూర్చాలనే ఆలోచ న చేసి వాటిని వారికి అందించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని అన్నారు. యువతకు , బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ భవిష్యత్తు ప్రసాదించిన గొప్ప నేత ఆయనే అన్నారు. పేదలకు రేషన్ కార్డులను దేశంలోనే మొట్టమొదటి సారిగా ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారు. అదేవిధంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, మహిళా విశ్వవిద్యాలయం, సహకార రంగంలో సింగిల్ విండో వ్యవస్థ వంటి విప్లవాత్మకమైన నిర్ణయాలు ఆయన చేపట్టారన్నారు. ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టి పేదవారు సైతం డాక్టర్లు, ఇంజనీర్లు అ య్యే అవకాశాన్ని కల్పించిన నేత ఆయనే అన్నారు. ఆయన ఆశయ సాధనకు పునరంకితమయ్యేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాల్సి న అంసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు రవికుమార్, రా మారావు, శ్రీనివాసులు, సత్యనారాయణరెడ్డి , విజయ్, జనార్ధన్, మురళీకృష్ణారెడ్డి, దయాకర్‌రెడ్డి, రమణ య్య, తదితరులు ఉన్నారు,.

## యుగపురుషుడు, తారక రాముడు 'అన్న ఎన్టీఆర్'



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త** మహానుభావుడు యుగానికి ఒకరే పుడతారని అలాంటి అరుదైన కోవకు చెందిన యుగపురుషుడు, తారక రా ముడు అన్న ఎన్టీఆర్ అని టిడిపి కా వలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలే పాటి సుబ్బానాయుడు తెలిపారు. మాలేపాటి నాయకత్వంలో కావలి ట్రంకురోడ్డులోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద గురువారం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కావలి టిడిపి కార్యాలయం నుంచి 'ఎన్టీఆర్ అమర్‌రహే' అన్న నినాదాల హోరులో టిడిపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. అన్నా...అన్నా అంటూ కోట్లాది మందితో పిలిపించుకున్న ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. ఆయన ఒక చరిత్రకారుడన్నారు. ఆయన ఆశయాల బాటలో తెలుగుదేశం పార్టీ పయనిస్తోందన్నారు. నట జీవితంలో,రాజకీయంలో ఆయన ప్రత్యేకతను చాటిచెప్పారన్నారు. కేవలం 9 నెలలో తెలుగుదేశం పార్టీని స్థాపించి విజయకేతనం ఎగురవేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాలను అక్కున చేర్చుకున్న ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. వచ్చే ఏడాది తెలుగుదేశం పార్టీ అధికారంలో ఈ వర్ధంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని మాలేపాటి తెలిపారు. అనంతరం కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏగూరి చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి అన్నపూర్ణ శ్రీను, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, టిడిపి నేతలు ఆత్మకూరి నాగరాజు, భవాని, మంచాల ప్రసాద్, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డిని పరామర్శించిన జానీమాస్టర్,గునుకుల



**నెల్లూరు,జనవరి18 ప్రభాతవార్త-విద్య** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స తీసుకుని కోలుకుని ఇంటికి తిరిగి వచ్చిన తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, కృష్ణచైతన్య విద్యాసం స్థల అధినేత పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని జాతీయస్థాయిలో గుర్తింపు కలిగిన సినీ సంగీత నృత్య దర్శకులు జానీమాస్టర్, జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్‌లో గురువారం ఎమ్మెల్సీ ఇంటిలో మర్యా దపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా జానీ మాస్టర్,గునుకుల కిషోర్‌లు మాట్లాడుతు ప్రమాదం జరిగి నేటికి 15 రోజులు పూర్తి అయినా ఆ సంఘటన ఇప్పటికీ తమ కళ్లముందు కదలాడు తుందన్నారు. తాము ఆసుపత్రిలో ఎమ్మెల్సీని చికిత్స నిమ్మిత్తం ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేసే వరకు అక్కడే ఉన్న సంఘటనలు ఎప్పటికి మరువలేమన్నారు. పార్టీలకు అతీతంగా,రెడ్‌క్రాస్‌చైర్మన్‌గా పర్వతరెడ్డి చేసిన సేవలు అభినంద నీయమని, అంతటి మంచి మనిషి తిరిగి కోలుకుని ఇంటికి సురక్షితంగా రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ఎమ్మెల్సీని ఆసుపత్రిలో చేర్పించిన అనంతరం ఆ వార్త తెలుసు కున్న అనేక మంది ఆయన అభిమానులు తమకు కాల్‌చేసి మరీ తమను అభినందించారి తెలిపా రు.భ విష్యత్‌లో ఆయన మరింత మందికి సేవ చేయ్యాలని కోరకున్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతు రోడ్డు ప్రమా దంలో గాయాలపాలైన తనను గునుకుల , జానీ మాస్టర్‌లు కాపాడి ఆసుపత్రిలో చేర్పించినందుకు ధన్యవా దాలు తెలిపారు. తక్షణం స్పందించి నిర్ణయం తీసుకుని ఆసుపత్రికి సకాలంలో చేరవేయం ద్వారా త్వరగా కొలుకోగలిగామని, తనలాగే ప్రజలు కూడా రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన క్షతగాత్రులను వెంటనే ఆసు పత్రికి తీసుకువెళ్లడం ద్వారా వారి ప్రాణాలు కాపాడ వచ్చని తెలిపారు.అనంతరం వారు ఎమ్మెలీకి పుష్ప గుచ్చాలు అందించి పూర్తిస్థాయిలో త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రమాద స్థలంలో సహాయక చర్యల్లో పాల్గొన్న ప్రశాంత్‌గౌడ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కుల్‌లో హ్యాండ్‌వాష్ మిషన్ ప్రారంబించిన చైర్‌పర్సన్



**బుచ్చి జనవరి 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో బెజవాడ గోపాల్‌రెడ్డి పా ర్కులో హ్యాండ్‌వాష్‌మిషన్‌ను మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ ప్రారంభించారు.ఈ సంద ర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతు మెప్మాద్వారా హ్యాండ్ వాష్‌మిషన్ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు.శానిటేషన్ లిక్విడ్,వాటర్ రెండు ఈ మిషన్‌లో ఉన్నాయని అన్నారు.కరోనాను జయించడానికి పరిశుభ్రత చాలా ముఖ్యమని అన్నారు. ప్రతి ఒక్కరు అప్పుడప్పుడు చేతులు శుభ్రం చేసుకుంటు కరోనాని జయించాలని అన్నారు.ఈకార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ మోర్ల మురళి, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, 16 వవార్డు కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, మెప్మా సివో నర్మద, ఆర్పీలు,పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## 31వ వార్డులో ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళి

కావలి రూరల్, జనవరి 18 ప్రభాతవార్త తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్య క్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామా రావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని టిడిపి కావలి నియో జకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు కావలి పట్టణ 31వ వార్డు వైకుంఠపురంలో ఘనంగా నిర్వహించారు. 31వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చేసిన సేవల ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మక్కిన హరిబాబు,



ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, విగ్రహ కమిటీ అధ్యక్షులు సుందరయ్య, గొర్రిపాటి బ్రహ్మయ్య, వార్డు మాజీ అధ్యక్షులు గొర్రిపాటి శోభన్‌బాబు, కార్యనిర్వాహక కార్యదర్శులు వెంగయ్య, పులివర్తి రవీంద్ర, నాయకులు వర్ధినేని భాస్కర్, చల్ల వెంకటేశ్వర్లు, కూరపాటి మాల్యాద్రి, శంతన్, వెల్లంకి శ్రీనివాసులు, మల్లికార్జున, రామకృష్ణయ్య, పులివర్తి రాజా, గుంటుపల్లి నాగేశ్వరరావు, కేశినేని ప్రవీణ్, చంద్ర,సుధాకర్, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటు ధరల్లో బెనెల్లి కివే మోటార్స్‌ప్రీమియం బైక్స్

**నెల్లూరు,జనవరి18 ప్రభాతవార్త-విద్య** తమ సంస్థనుండి యువతను ఆకర్షించే 125 సిసి నుండి 500 సిసి సామర్థ్యం కలిగిన ప్రీమియం బైక్స్ అందరికి అందుబాటు ధరల్లో మార్కెట్‌లో విడుదల అవ్వటం జరిగిందని బెనెల్లీ వివే ఇండియా సంస్థ ఎండి వికాస్ జబఖ్ పేర్కొన్నారు. గురువారం నగరంలో నిర్వహించిన విలేక రుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన తమ సంస్థ 59వ షోరూంను నగరంలోని స్థానిక మెడికవర్ హాస్పిట్ దగ్గర ఏర్పాటుచేతయం సంతోషంగా ఉందన్నారు. నూతన షో రూంలో బెనెల్లీ సూపర్‌బైక్స్ నుండి హంగేరీయన్ మార్కివివే సూపర్ బైక్స్‌వరకు అందుబాటులో ఉంటా యన్నారు. అలాగే నాణ్యమైన విడి భాగాలకు కూడా అందుబాటులో ఉంచామన్నారు. నగర డీలర్ హరీష్‌రావు మాట్లాడుతు బెనెల్లీకివే తో కలిసి వ్యాపారం చేస్తునందుకు సంతోషంగా ఉందని, వినియోగదారులకు ఉత్తమమైన వాహనాలను అందించటంతోపాటూ నాణ్యమైన సర్వీసులను కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తమ షోరూంలో వివే రేంజ్ వాహనాలు 125సిసి నుండి 300సిసి వరకు 8 మెడల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. వీధి ధర రూ.1.20లక్షలనుండి 5లక్షల వరకు ఉందన్నారు. అలాగే బెనెల్లీలో 500సిసి సెగ్మెంట్‌లో 4 రకాల మోడల్స్ అందుబాటులో ఉన్నాయని, వీటి ధర రూ.5.60నుండి 6.50 వరకు ఉంటుందన్నారు. తమ బైక్స్‌కు ఆన్‌లైన్‌బుకింగ్స్‌ను కూడా అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాపూరులో చింతామోహన్‌చే మార్పు కావాలి..కాంగ్రెస్ రావాలి

**రాపూరు,జనవరి18ప్రభాతవార్త** మాజీ కేంద్ర మంత్రి,మాజీ తిరుపతి పార్లమెంట్ సభ్యుడు చింతా మోహన్ గురువారం మండల కేంద్రమైన రాపూరులో మార్పు కావాలి..కాంగ్రెస్ రావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాపూరులోనిబస్టాండ్‌లో ప్రతి దుకాణం వద్దకు వెల్లి ఈ సారి తప్పని సరిగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. దేశంఅభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వస్తేనే సాధ్యమని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అన్ని విదాలా అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డిమాండ్లు తీర్చాలంటూ 38వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల ధర్నా



**రాపూరు,జనవరి18ప్రభాతవార్త** తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు చేసు న్న సమ్మె గురువారం 38వరోజుకు చేరుకోంది. రాపూరు ఐసిడిఎస్ కార్యలయం ఎదుట నిర్వహించిన ధర్నా లో అంగన్‌వాడీ యూనియన్‌నాయకురాలు ప్రమీలా మాట్లాడుతూ తమ సమస్యలు తీర్చాలని 38 రోజు లుగా రోడ్లు ఎక్కి ధర్నాలు చేస్తుంటే సమస్యలు పరిష్కరించాల్సి న ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా ఎస్మా చట్టం పేరుతో తమ ఉద్యోగాలుతీసివేయాలనుకోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని రద్దు పరచి తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ ధర్నాలో రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

## పులిగిలపాడులో రామనామ స్మరణల మద్య అక్షింతలు పంపిణీ



**రాపూరు,జనవరి18ప్రభాతవార్త** మండలంలోని పులిగిలపాడు గ్రామంలో గురువారం శ్రీరామ నామ స్మరణల మద్య ఆయోధ్యలోని శ్రీ రాములవారి పవిత్ర అక్షింతలను హింధూ భక్తులు ఇంటింటికి పంపిణీ చేశారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేసుకుంటూపెద్ద ఎత్తున రామ భక్తులు తలపై స్వామి వారి అక్షింతలు వుంచుకోని ప్రతి ఇంటికి వెల్లి స్వామి వారి అక్షింతలనుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వామి వారి విగ్రహ ప్రతిష్ట 22వ తేదిన ఎ విధంగా గ్రామంలోని వారి ఇళ్ల వద్ద భక్తి శ్రద్దలతో కార్యక్రమం నిర్వహించాలో గృహస్తులకు వారు వివరించారు.

## ఉదయగిరిలో ఎన్‌టిఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన టిడిపి




**ఉదయగిరి,జనవరి18,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని బస్టాండ్ సెంటర్లో నందమూరి తారక రామారావు వర్ధంతిని ఉదయగిరి టిడిపి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ఎన్‌టిఆర్ 28వ వర్ధంతిని ఘ నంగా నివాళులు అర్పించామని తెలిపారు.ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆయన మాట్లాడుతూ మరణం లేని మహానేత స్వర్గీయ ఎన్‌టిఆర్ అని తెలుగుజాతి అభ్యున్నతి కోసం పార్టీ పెట్టిన 9నెలల లోపే అధికారాన్ని చేపట్టి ప్రజలకు పథకాలను అందజేస్తూ సుపరిపాలన అం దించారని తెలిపారు.తెలుగుజాతి గౌరవార్థం ఏర్పడిన తెలగుదేశం పార్టీ బడుగు,బలహీన వర్గాల అభ్యున తికోసం పాటుపడే పార్టీ అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి చంచలబాబు యాదవ్,తెలుగుదేశం నాయకులు షేక్.రియాజ్,మన్నేటి వెంకటరెడ్డి ,ఓబుల్‌రెడ్డి,గూడూరు వెంకటేశ్వర్లు,బొజ్జా నరసింహులు,నల్లిపోగు రాజా,నల్లిపోగు రాజా తదితరులు పాల్గొన్నారు.

## నేడే కులగణన సర్వే ప్రారంభం

**ఉదయగిరి,జనవరి18,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో డి.ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ నుండి ఉదయగిరి మండల పరిధిలోగల సచివాలయ సిబ్బంది,వాలంటీర్ల ద్వారా కుల గణన సర్వే అన్ని సచివాలయాల్లో ప్రారంభమవుతుందని తెలిపారు.ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సర్వే సిబ్బందికి వారి కుటుంబ వివరాలను అందజేయాలని ఆమె కోరారు.సర్వేలో సేకరించిన సమాచారాన్ని సచివాలయ పరిధిలోని వాలంటీర్లు,సిబ్బంది సిటిజన్ ఔట్ రిచ్ కార్యక్రమం నందు మండల అధికారులు ప్రతి సచివాలయ పరిధిలో 200ఇళ్లను పరిశీలించి ధృవీకరణ చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

